క్లుప్తంగా

బాధిత కుటుంబానికి పరామర్శ



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న పాండురంగారెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండలంలోని పాశవారిగూడెం గ్రామానికి చెందిన పాశం లక్ష్మమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి వారి ఇంటికి వెళ్లి లక్ష్మమ్మ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, నాయకులు బుర్రి రాంరెడ్డి, నాగార్జునరెడ్డి, లింగస్వామి, కోటేష్, శివానందరెడ్డి, కోటయ్య, మల్లిఖార్జునాచారి పాల్గొన్నారు.

న్యాయవాదులకు బహుమతుల ప్రదానం



న్యాయవాదులకు బహుమతులు అందజేస్తున్న న్యాయమూర్తులు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ కోర్టులో న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి గణతంత్ర దినోత్సవం సందర్భంగా క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ క్రీడల్లో గెలుపొందిన విజేతలకు శుక్రవారం ఐదో అదనపు జిల్లా న్యాయమూర్తి జి.వేణు, సీనియర్ సివిల్ జడ్జి సుజయ్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి స్వర్ణలతలు బహుమతుల ప్రదానోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో పోటీతత్వం ఉంటేనే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కె.శ్రీనివాస్‌రెడ్డి, వాకిటి శ్రీనివాస్‌లతో పాటు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులున్నారు.

పాఠశాలకు ఆర్థిక సాయం అందజేత



ప్రధానోపాధ్యాయుడికి నగదు అందజేస్తున్న గుండు నరేందర్

మిర్యాలగూడ : మిర్యాలగూడ మండలంలోని తక్కెళ్లపాడులోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు డిజిటల్ క్లాస్‌ల నిర్వహణ కోసం మాజీ సర్పంచ్ గుండు నరేందర్ రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

హాలియా : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు దాతలు అందించే సహకారం అభినందనీయమని అనుముల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె చంద్రుడు అన్నారు. గణతంత్ర వేడుకల సందర్భంగా అనుముల ప్రాథమిక పాఠశాల్లో దాతలు టైం స్కూల్ యాజమాన్య మందా నరేందర్‌రెడ్డి, శివ, సాల్మన్‌రాజు అందించిన వాటర్ బాటిల్స్‌ను శుక్రవారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె చంద్రుడు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లోక్యనాథ్, నిమ్మల నిర్మలాదేవి, మన్నెం వెంకటేశ్వర్లు, మంచికంటి మధుసూధన్, రజిత, సౌజన్య పాల్గొన్నారు.

విద్యార్థికి ప్రశంసా పత్రం అందజేత



విద్యార్థికి ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న ఎస్పీ చందన దీప్తి

నాగార్జునసాగర్ : ఇటీవల మాదకద్రవ్యాల నివారణ అనేఅంశంపై పోలీస్‌శాఖ జిల్లా వ్యాప్తంగా విద్యాలయాల్లో వ్యాసరచన పోటీ నిర్వహించింది. నాగార్జునసాగర్ బీసీగురుకుల విద్యాలయంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న వెంకటహరన్‌కు జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచాడు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఎస్పీ చందనదీప్తి వెంకటహరన్‌కు నల్లగొండలో ప్రశంసపత్రాన్ని అందజేశారు.

వాడవాడలా గణతంత్ర వేడుకలు

మిర్యాలగూడ, దేవరకొండ, నాగార్జునసాగర్ నియోజకవర్గాల్లో 75వ గణతంత్ర వేడుకలను వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ప్రతీ ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి అంబేద్కర్, గాంధీ ఇతర జాతీయ నాయకుల చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. పాఠశాలల్లో విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాలల్లో రిపబ్లిక్ డే సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

\- సాక్షి నెట్‌వర్క్



మిర్యాలగూడ : క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, చిత్రంలో తదితరులు



దేవరకొండ : ఆర్డీఓ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్, ఆర్డీఓ శ్రీరాములు



హాలియా : మున్సిపల్ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న కమిషనర్ వీరారెడ్డి



నాగార్జునసాగర్ : బుద్ధవనంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న ప్రత్యేకాధికారి ఓఎస్డీ సుదన్‌రెడ్డి, ప్రత్యేకాధికారి మల్లెపల్లి లక్ష్మయ్య



మిర్యాలగూడ టౌన్: మున్సిపల్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న మున్సిపల్ చైర్మన్, అధికారులు



మిర్యాలగూడ : ఆర్డీఓ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న ఆర్డీఓ చెన్నయ్య



నాగార్జునసాగర్ : సాగర్‌డ్యాంపై జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎస్ఈ నాగేశ్వర్‌రావు, ఇంజనీర్లు



మిర్యాలగూడ టౌన్ : కోర్టు ఆవరణలో..



మిర్యాలగూడ అర్బన్ : డీఎస్పీ కార్యాలయంలో..



దామరచర్ల తహసీల్దార్ కార్యాలయంలో ..



మిర్యాలగూడ : జాతీయ జెండాకు వందనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు



వేములపల్లి : ఎంపీడీఓ కార్యాలయంపై..



మాడుగులపల్లి : తహసీల్దార్ కార్యాలయం ఎదుట జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్



డిండి: తహసీల్దార్ కార్యాలయంలో..



చింతపల్లి : మాల్ వెంకటేశ్వరనగర్‌లో వివిధ వేషధారణలో చిన్నారులు



కొండమల్లేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో..



నిడమనూరు : 200 మీటర్ల జాతీయ పతాకాన్ని ర్యాలీగా తీసుకువస్తున్న విద్యార్థులు, అధికారులు



దేవరకొండ : స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో..



హాలియా : వివిధ వేషధారణలో కృష్ణవేణి స్కూల్ చిన్నారులు



పెద్దవూర : జాతీయ జెండాకు వందనం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



హాలియా : కాంగ్రెస్ కార్యాలయం వద్ద జాతీయ జెండాకు వందనం చేస్తున్న కుందూరు వెంకట్‌రెడ్డి



తిరుమలగిరి : తహసీల్దార్ కార్యాలయంలో..



త్రిపురారం : కంపాసాగర్ టీఎస్ మోడల్ స్కూల్‌లో..



గుర్రంపోడు : గౌతమ్ స్కూల్‌లో..



పెద్దఅడిశర్లపల్లి : తహసీల్దార్ కార్యాలయంలో..



అడవిదేవులపల్లి : మాట్లాడుతున్న ఎస్ఐ

క్రీడల్లో గెలుపోటములు సహజం

హాలియా : క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమిని క్రీడా స్ఫూర్తితో స్వీకరించాలని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. పెద్దవూర మండలానికి చెందిన దివంగత ఎంపీడీఓ దుబ్బ శ్యామ్ జ్ఞాపకార్థం అనుముల మండలంలోని శ్రీకృష్ణ బీపీఈడీ కళాశాల్లో 10రోజులుగా పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీలు శుక్రవారంతో ముగిశాయి. క్రీడల్లో గెలుపొందిన విజేతలకు ఏర్పాటు చేసిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కోటిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. క్రీడలు మానసిక, శారీరక ఎదుగుదలకు దోహదం చేస్తాయన్నారు. దివంగత ఎంపీడీఓ దుబ్బ శ్యామ్ జ్ఞాపకార్థం నియోజకవర్గంలోని పంచాయతీ కార్యదర్శులకు క్రీడ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ క్రికెట్ పోటీల్లో నిడమనూరు-పెద్దవూర జట్ల మధ్య ఫైనల్స్ జరగగా నిడమనూరు జట్టును విజయం వరించింది. అనంతరం గెలుపొందిన జట్టుకు ప్రథమ బహుమతితో పాటు షీల్డ్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ శాఖ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి, పెద్దవూర ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి, పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, హుజూర్‌నగర్ తహసీల్దార్ నాగార్జున్‌రెడ్డి, దాత దుబ్బ మాధవి, రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయుడు సత్యనారాయణ రాజు, జిల్లా పంచాయతీ సెక్రటరీ అధ్యక్షుడు నిరంజన్, కార్యదర్శి ఖాసీం, డాకునాయక్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

విద్యార్థులకు బహుమతులు అందజేత

పెద్దవూర : మండలంలోని ఉట్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం గ్రామానికి చెందిన దాసరి శ్రీను విద్యార్థులకు రూ.8వేల విలువైన బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తొడిమె అరుణ, ఎంపీటీసీ శాంతి, గ్రామస్తులు వల్లపురెడ్డి, రవీందర్ రెడ్డి, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.



బహుమతులు ప్రదానం చేస్తున్న దాసరి శ్రీను

గ్రామాల సమగ్రాభివృద్ధే ధ్యేయం

- దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

కొండమల్లేపల్లి : గ్రామాల సమగ్రాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి మండలంలోని వద్యతండాలో రూ.10లక్షలు, గాజీనగర్‌లో రూ.28.30లక్షలతో, కొండమల్లేపల్లిలో రూ.20లక్షలతో, చింతకుంట్లలో రూ.20లక్షలతో, కొత్రతండాలో రూ.20 లక్షలతో, గుర్రపుతండాలో రూ.5లక్షలతో, చెన్నారంలో రూ.20లక్షలతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దూదిపాల రేఖ, పీఏసీఎస్ చైర్మన్ వేణుధర్‌రెడ్డి, నాయకులు సిరాజ్‌ఖాన్, ఉట్కూరి వేమన్‌రెడ్డి, ఉప సర్పంచ్‌లు గంధం సురేష్, యేకుల సురేష్, ఎంపీటీసీ లక్కిదాస్, దోమల శ్రీనివాస్‌యాదవ్, శంకర్‌నాయక్, బొడ్డుపల్లి సైదులు, పీఆర్ డీఈ జీవన్‌సింగ్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

ఎస్‌కేఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎస్‌కేఎం నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని వై జంక్షన్ నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మట్టయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. విద్యుత్ సంస్కరణలను ఉపసంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు హాతీరాం, ఆశీర్వాదం, లాలూనాయక్, స్వర్ణమ్మ, సైదమ్మ, జ్యోతి, సందీప్, కాశి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారం హర్షణీయం

వేములపల్లి: గ్రామ అభివృద్ధికి మిల్లర్లు తమ సహకారాన్ని అందించడం హర్షణీయమని సర్పంచ్ మజ్జిగపు పద్మ అన్నారు. శుక్రవారం గ్రామ శివారులోని వసంత రైస్ ఇండస్ట్రీస్ అధినేత గంట సంతోష్‌రెడ్డి, ఆదిత్య రైస్ ఇండస్ట్రీస్ అధినేత పబ్బతి కరుణాకర్‌లు గ్రామపంచాయతీలో సీసీ కెమెరాల ఏర్పాటు, ఇతర అవసరాలకు రూ.6.50లక్షలను అందించగా వారిని సర్పంచ్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పల్లా వీరయ్య, ఉపసర్పం కట్టా మట్టమ్మ, కార్యదర్శి దివ్య, కట్టా మల్లేష్‌గౌడ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.



దాతలను సన్మానిస్తున్న సర్పంచ్ మజ్జిగపు పద్మ

దేశ పరిస్థితులపై అవగాహన పెంచుకోవాలి



మాట్లాడుతున్న జనగణమన ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కర్నాటి విజయ్‌కుమార్

త్రిపురారం : దేశంలో జరిగే పరిస్థితులపై ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని జనగణమన ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కర్నాటి విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆర్ఎస్ఎస్ సభ్యులతో కలిసి జనగణమన ఉత్సవ సమితి త్రిపురారం కమిటీ ఆధ్వర్యంలో నిత్య జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కర్నాటి విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులను, గురువులను మరవద్దన్నారు. విద్యార్థులకు చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, దేశభక్తి పెంపొందించడంతో పాటు భావితరాలకు కూడా దేశభక్తి గొప్పతనాన్ని చాటిచెప్పాలనే ఉద్దేశంతో మూడేళ్ల కిందట నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి రోజున నిత్య జాతీయ గీతాలాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. నిత్యం ఉదయం 8:30గంటలకు జాతీయ గీతాలాపన కార్యక్రమం ఉంటుందని బాధ్యతతో పాటించాలన్నారు. ముందుగా జాతీయ జెండాను ఎగురవేసి జెండాకు వందనం సమర్పించారు. అనంతరం మండలంలోని కొణతాలపల్లి గ్రామానికి చెందిన కార్గిల్ యుద్ధవీరుడు మిట్టపల్లి శ్రీనివాస్‌రెడ్డి తల్లిదండ్రులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ఆర్ఎస్ఎస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ బారిన పడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దు

చింతపల్లి : యువత డ్రగ్స్ బారిన పడి భవిష్యత్‌ను నాశంన చేసుకోవద్దని నాంపల్లి సీఐ నవీన్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని కుర్రంపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి గంజాయి, డ్రగ్స్, మత్తు పానియాలు, రోడ్డు ప్రమాదాలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామాల్లోని యువత మత్తు పానియాల వైపు మొగ్గు చూపొద్దన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ చంద్రారెడ్డి, సర్పంచ్ బొడ్డు శ్రీనివాస్, ఎంపీటీసీ ఎలిశెట్టి అని, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న సీఐ నవీన్‌కుమార్